
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
బుధవారం
16 అక్టోబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



• నేడు ఆహార దినోత్సవం

## అధికారులు మాత్రం అదే మొద్దు నిద్ర

- చర్యలు తీసుకోకుండా చర్చలతోనే ముగిస్తున్నారు
- గుంటూరు జిల్లాలో గల్లీ కో బిర్యాని సిల్లీగా తయారైపోయింది
- మంచి ప్రభుత్వంలో మంచి ఆహారం దొరుకుతుందా

# ఆహారంలో కల్తీ.. రోగాలతో కుస్తీ...

ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు కార్యాలయం నుంచి కదలరు. అవినీతి అధికారులు కరోనా కన్నా ప్రమాదకరం.. కడుపునిండా తినడానికి కూడా సమయం లేని సామాన్యులకు తమ సమస్యమీద ఫిర్యాదు చేసేంత శ్రద్ధ, ఆలోచన ఉండవు. ఒకవేళ ఫిర్యాదుచేయాలని కొందరు అనుకున్నా ఎక్కడ, ఎవరికి ఇవ్వాలో తెలియని స్థితి కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఆహార కల్తీని నివారించే విషయంలో కూడా దృష్టిపెట్టి, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకొని ప్రజారోగ్యానికి పాటుపడాలి అని కోరుకుంటూ నేడు ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనం...

<u>గుంటూరు మెడికల్ మేజర్ న్యూస్</u>

హోటళ్ల విషయంలో తనిఖీలు లేకపోవడంతో ప్రజలు నాణ్యత లేని ఆహారాన్ని తిని అనారోగ్యం పాలవుతున్నారు. నాణ్యమైన మంచి నూనె వాడరు, వాడిన నూనెనే పలుసార్లు వాడినా అడిగే నాథుడు లేడు. బిర్యానీలో ఆకర్షించే రంగులు, నూడుల్స్ రుచిగా ఉండేందుకు కొన్ని రసాయనిక పదార్థాలు కలుపుతున్నారు. ఇక, మార్కెట్లో పలురకాల అప్పడాలు, పచ్చళు ౣ, చిప్స్, కారం, చిన్న పిల్లలు తినే తిండి ప్యాకెట్లు ఊరూపేరూ లేనివి అనేకం కనిపిస్తున్నాయి. వంటకాలకు రంగు తెప్పించేందుకు నిషేధిత టార్ట్రాజైన్ అనే సింథటిక్ రసాయనాన్ని కలుపుతున్నారు. యూరియాతో పాలు తయారుచేస్తున్న వైనం కూడా వెలుగులోకి వచ్చింది. దీనిపై గత ప్రభుత్వంలో చర్యలు తీసుకోకపోగా అధికారుల్ని పెంచలేదు సరే మంచి ప్రభుత్వం వచ్చింది మంచి ఆహారం దొరుకుతుంది అని అనుకున్న వారికి అనారోగ్యంలో ముంచే ఆహారం దొరుకుతుందని ఇప్పుడిప్పుడే తెలిసివస్తుంది. అసలు కల్తీ అనేది ముడి సరుకు నుంచే మొదలవుతోంది. విత్తనం నుంచి పురుగు చావడానికి, మొక్క బాగా పెరగడానికి ప్రకటనల్లో చూపించే హానికర రసాయన ఎరువులు వాడుతున్నారు. దీనివల్ల పంట మొత్తం విషతుల్యం అవుతుంది. ఫ్యాక్టరీ నుండి ముడి సరుకు వచ్చాక వాటి నాణ్యత తనిఖీ చేయాలి. ఆ తరువాత వాటిని ఉపయోగించ వచ్చో, లేదో నిర్ణయిస్తారు. దానితో పాటు వాటిల్లో ఏమేం కలపవచ్చు, ఏవి కలపకూడదు చెప్తారు. ఫ్యాక్టరీ నుండి వచ్చిన సరుకులో రసాయనాలు ఎక్కువగా ఉంటే వాటిని బాగా శుభ్రం చేయాలి. అలా చేశాకే ఉత్పత్తి ప్రారంభించాలి. ఇవన్నీ నాణ్యతా ప్రమాణాల ప్రకారం జరిగితేనే అవి తినడానికి ఉపయోగ పడతాయి. అయితే

మిగతా 3లో..

# శంకర్‌విలాస్ ఫ్లైఓవర్‌కి లైన్ క్లియర్

## ఫలించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని కృషి

## తన ఎక్స్ ఖాతాలో స్వయంగా పోస్ట్ చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ





**గుంటూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** అప్పటి పట్టణ అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు శంకర్ విలాస్ సెంటర్ వద్ద గుంటూరు తూర్పు, పశ్చిమలను కలుపుతూ దశాబ్దాల క్రితం ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి 1958 మే 8న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. కాల క్రమంలో గుంటూరు పట్టణం నగరంగా అభివృద్ధి చెంది నలువైపులా విస్తరించింది. ప్రస్తుత ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ఈ ఫ్లైఓవర్ విస్తరించాల్సి ఉంది. రద్దీ సమయాల్లో ఫ్లైఓవర్ మీదుగా సుమారు 60,000 వాహనాలు ప్రయాణిస్తాయి. ఈ వంతెన నగరం యొక్క తూర్పు మరియు పడమర వైపులను కలుపుతుంది. బ్రిడ్జి కి ఇరువైపులా అనేక వాణిజ్య సంస్థలు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు ఇతర ముఖ్యమైన కార్యాలయాలకు మధ్య ప్రధాన వాహికగా ఉంది. ప్రస్తుతం పెరుగుతున్న వాహనాల రద్దీకి బ్రిడ్జి సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో బ్రిడ్జి వెడల్పు చేయాలనే ప్రతిపాదనలు దశాబ్ద కాలంగా కొనసాగుతున్నాయి. వాహనాల రాకపోకల అవసరాలకు తగినట్లు కొత్త ఫ్లైఓవర్‌ను నిర్మించాలని చాలా కాలంగా ప్రజల నుంచి వినతులు వెల్లు వెత్తుతున్నాయి. రద్దీ సమయాల్లో శంకర్ విలాస్

మిగతా 3లో..

# హౌసింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ కె నాగలక్ష్మి ఆదేశం ఆదేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలోని హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా హౌ ఆర్సింగ్ అధికారులను సమన్వయం చేసుకొని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ హౌసింగ్ ఇళ్ళ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పథకం పనులపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్లలో ఆశించిన స్థాయిలో ఇళ్ల నిర్మాణాల పురోగతి లేదని, గ్రామీణ ప్రాంతాల్లో

మిగతా 3లో..

## నిర్దిష్ట అభ్యాసన వైకల్యం అవగాహన ర్యాలీ




**తుళ్లూరు మేజర్ న్యూస్:** మంగళవారం తుళ్లూరు మండలంలోని భవిత కేంద్రం నందు (ఎంపీపీ ఎస్ బాపూజీ స్కూల్) నిర్దిష్ట అబ్యాసన వైకల్యం (డిస్లెక్సియా) అవగాహనర్యాలీ నిర్వహించారు ప్రతి సంవత్సరం అక్టోబర్ లో గ్లోబల్ కార్యక్రమం జరుపుకుంటాముఅని దానిలో భాగంగా, డిస్లెక్సియా అనగా ప్రత్యేకమైన నేర్చుకునే లోపం,ఈ డిస్లేక్స్య అనేది న్యూరోడైవర్సిటీ అనగా నాడీ వైవిధ్యమును ఉత్సవంగా జరుపుకోవాలని ప్రాముఖ్యతను చెబుతుంది. ఇది ప్రధానంగా రాయటం, చదవటం వంటి నైపుణ్యాలపై ప్రభావం చూపుతుంది. డిస్లెక్సియా ఉన్నవారు తక్కువ తెలివి కలిగి ఉంటారు. డిస్లెక్సియా ఉన్నవారు మెదడు భాషను ఎలా ప్రాసెస్ చేస్తుంది అనే దానిలో ఉంది. అంటే అక్షరాలను, పదాలను, గుర్తించటంలో, రాయటంలో కష్టంగా ఉంటుంది. డిస్లెక్సియా ఉన్నవారు కంప్యూటర్ లేదా ట్యాబ్ అంటి డిజిటల్ పరికరాలను ఉపయోగించి వాటిలోని అప్లికేషన్ల సహాయంతో వారు ఈ అడ్డంకులను అధిగమించవచ్చు. ఈ డిస్లెక్సియా అవగాహన కార్యక్రమం నుంచి విద్యార్థిని విద్యార్థులు మరియు టీచర్స్, ఉషారాణి, దేవిప్రియ, నాగబాబు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కోసం కిలోమీటర్లురెండు కిలోమీటర్ల ర్యాలీ జరిగినది.

## దుగ్గిరాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** రాష్ట్రపతిగా శాస్త్రవేత్తగా దేశానికి విశిష్ట సేవలు అందించారని బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయు. రాలు ఆలూ.రి శోభారాణి అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం దుగ్గిరాల బాలికోన్నత పాఠశాల లో ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పిఎస్ టీచర్ ఏ .శోభారాణి పూలదండ వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశం కోసం ప్రజల కోసం విద్యార్థుల కోసం జీవితాంతం శ్రమించిన మహనీయుడు అన్నారు. విజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎనలేని సేవలందించారని అన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించి మేటి అవకాశాలను అందిపుచ్చుకొని దేశాభివృద్ధికి మీ వంతుగా పాడుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవితో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత తో అంటువ్యాధులు దూరం: ఎంఈఓ రాజశేఖర్..



**తుళ్లూరు మేజర్ న్యూస్.** వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటిస్తే అంటు వ్యాధులు దూరమవుతా యని తుళ్లూరు మండల ఎంఈఓ రాజశేఖర్ తెలిపారు మంగళ వారం స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం లో భాగంగా అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం కార్యక్రమమును మండల కేంద్రం తుళ్లూరు గ్రామ పంచాయతీ నందు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఈ కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో భాగంగా ఎంఈఓ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిరోజు లో ఎన్నిసార్లు చేతులు శుభ్రపరుచుకోవాలి తద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే విషయాన్ని క్షుణ్ణంగా అర్థమయ్యేలా తెలియజేశారు. ప్రతీ రోజు అలా చేయటం వలన మనకు సంభవించే కొన్ని రకాలైన అంటూ వ్యాధులు, జ్వరాలు, అతిసార వ్యాధులు బయటపడవచ్చు అని కుటుంబం అంత ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు స్కూల్ ఉపాధ్యాయులు,అన్ని తరగతుల చిల్డ్రన్ తదితరులు పాల్గొనటం జరిగింది

## అలీనగర్లో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని అలీ నగర్లో భారత క్షిపణి పితా మహుడు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుక. లను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జున్ను ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం విగ్రహానికి రాష్ట్ర వాణిజ్యభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు ,ముస్లిం పెద్దలతో కలసి. పూల మాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేకును కట్ చేసి 125 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులను. పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఆశ, రెవెన్యూ అధికారి ఐ సునీత, పంచాయితీ కార్యదర్శి వివేకానంద, పాఠశాల. ప్రధానోపాధ్యాయులు గయాసద్దవుల, పార్టీ నాయకులు వల్లూరు నరసింహారావు, చంటి, గద్దె వాసు, కే. దేవదాసు, రవి నాయుడు బాబురావు చిరంజీవి ,షేక్ శుభాని, సా దిక్, ఎండి ఫిరోజ్ ,ముస్లిం పెద్దలు ,యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు



**పెదకాకాని మేజర్ న్యూస్:** భారతదేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు పెదకాకాని శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి వేముల అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వేముల విజయకుమార్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15వ తేదీన జన్మించారని ఆయన అసలు పేరు అవుల్ ఫకీర్ జైన్ లబ్దిన్ అబ్దుల్ కలామ్ అని అన్నారు అబ్దుల్ కలామ్ గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగారని భారతదేశానికి 11 వ రాష్ట్రపతి గా పని చేశారన్నారు ఆయనను మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలుస్తారన్నారు ఎక్కడో తమిళనాడులో రామేశ్వరంలో డైలీ పేపర్లు వేసుకుంటూ జీవించే ఓపిల్లోడు రోజురోజుకు ఎదుగుతూ దేశం గర్వించదగ్గ సైంటిస్ట్ గా మారడం అనేది ఊహించుకుంటేనే ప్రేరణ కలిగించే అంశమని. రాకెట్ల తయారీలో తల మునకలై పెళ్లి చేసుకోవాలనే ఆలోచన కూడా మర్చిపోయిన గొప్ప శాస్త్రవేత్త అన్నారు భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్న అవార్డు అందుకోవటం జరిగిందన్నారు అబ్దుల్ అబ్దుల్ కలాం నిరాడంబరంగా జీవించారన్నారు ఆయన చనిపోయే నాటికి ఆయన ఆస్తి ఆరు చొక్కాలు, నాలుగు ప్యాంట్లు, 25 వేల పుస్తకాలు మాత్రమే అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ఎల్ ఈ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొల్లిపర ఆనందరావు టీచర్స్ నాగలక్ష్మి ,హేమలత , సీతా , రాధిక , సాంబశివరావు విద్యార్థులు పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, అబ్దుల్ కలాం జయంతి నిర్వహణ



**తెనాలి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నవ చైతన్య బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడిబొయిన గంగా యాదవ్,ఆధ్వర్యంలో మంగళవారం,ప్రముఖ శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, 93 వ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మేడి బోయిన గంగా యాదవ్, అబ్దుల్ కలాం చిత్రపటముకు పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గంగా యాదవ్, మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ అబ్దుల్ కలాం, 2002 నుండి 2007 వరకు భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా ఉన్నారు. అతను అక్టోబర్ 15, 1931లో తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించాడు మరియు భౌతిక శాస్త్రం మరియు ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదివాడు భారతదేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నవచైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మల్లంపల్లి భీష్మ పాములు, తెనాలి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ తాడిబోయిన ప్రవీణ్ కుమార్, నల్లగొర్ల గంగాదేవి , కొవ్వూరి శ్రీనివాసరావు, బుర్ర శీను , మహమ్మద్ కరీముల్లా , తాజుద్దీన్ బాబా ట్రస్ట్, బి. ప్రేమ్ కుమార్ , పసుపులేటి సురేష్ , ఎం.ఆర్.పి.ఎస్ తెనాలి పట్టణ అధ్యక్షులు కె.బోసు బాబు , ఆర్టీసీ శ్రీను , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గ్రామాల్లో బెల్ట్ షాపులు నడపకుండా పంచాయితీల్లో తీర్మానం చేయాలి...

**వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య**



**పొన్నూరు మేజర్ న్యూస్:** రాబోవు రోజుల్లో గ్రామాల్లో బెల్ట్ షాపులు నడపకుండా పంచాయితీల్లో తీర్మానం చేయించాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఆయన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతన మద్యం విధానం ద్వారా ప్రధాన ఆదాయ వనరుగా ఎంచుకొని మద్యాన్ని ఏరులై పారించి ఖజానా నింపుకునేందుకు పథకం రచించిందని ఆయన ఆరోపించారు. దీనివల్ల గ్రామాల్లోని యువత మద్యానికి బానిసై విద్య ,ఉపాధికి దూర మయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల పండగ పంచాయతీల వారోత్సవాలు జరుపుకుంటేనే గ్రామాల్లో అభివృద్ధి జరిగినట్టు కాదని, ఎప్పుడైతే గ్రామాల్లో విద్యకి ఉపాధికి అవకాశం కల్పిస్తామో అప్పుడే ఆ గ్రామాలు అభివృద్ధి చెందినట్లు అని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో ఎక్కడ కూడా బెల్ట్ షాపులు నడపకుండా కఠినమైన నిర్ణయాలు చర్యలు తీసుకున్నారని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు పెద్ద పీట వేసి నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామాల్లో విద్యాభివృద్ధి చేశారని ఆయన పేర్కొన్నారు . ఇదే విధంగా కూటమి ప్రభుత్వం అసమర్ధ పాలన సాగిస్తే ప్రజలు తిరగ బడి మిమ్మల్ని గద్ధి దింపే రోజు దగ్గర్లోనే ఉన్నదని ఆయన హెచ్చరించారు.

## బాస్కెట్బాల్ చాంపియన్షిప్ లో వివా విద్యార్థుల ప్రతిభ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వివా ది స్కూల్ గ్రేడ్ 9 విద్యార్థి "బొల్ల సత్యేంద్ర", గ్రేడ్ 6 విద్యార్థి బానాల ఇషాన్లు రామచంద్రాపురం నందు ఆంధ్రప్రదేశ్ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 9వ అంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ చాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచి గుంటూరు జిల్లా బాస్కెట్బాల్ టీమ్ కాంస్య పతకాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించారని చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలుగజేస్తాయనీ, వివా సంస్థ విద్యతో పాటుగా 9 మంది వ్యాయామ ఉపాధ్యాయులతో అన్ని క్రీడలలో శిక్షణ అందిస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి గుర్తింపు దక్కించుకున్న సత్యేంద్ర, ఇషాన్ లను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, డైరెక్టర్ ఎల్టి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ చదలవాడ సరళ, ఐబి సంధానకర్త కె.మాధవి, స్.బి.ఎస్.సి సంధానకర్త జ్యోతి మెట్లా బాస్కెట్ బాల్ కోచ్ టి. అనీల్ కుమార్ అభినందించారు.

## ఎన్ఆర్ఐ కళాశాలలో ఘనంగా అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు



**మేడికొండూరు మేజర్ న్యూస్:** మేడికొండూరు సమీపంలోని ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో భారతరత్న ,11వ రాష్ట్రపతి శాస్త్రవేత్త డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కోటా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇస్రోలో ఇంజనీర్గా పని చేసిన అబ్దుల్ కలాం గారు భారత దేశపు మిస్సైల్ మెన్ గా పేరు గావించారని భారతదేశానికి బాలిస్టర్ క్షిపిని నిర్మించి, అభివృద్ధి చేసి దేశ రక్షణకు మరియు అణు పరీక్షలకు ఎంతగానో సహాయపడ్డారని తెలియజేశారు అలాగే తన జీవితాన్ని అధ్యంతం ప్రజాసేవకే అంకితమిస్తూ 83 సంవత్సరాల వయసులో షిల్లాంగ్లో విద్యార్థులకు ఉపన్యాసిస్తూ తన ప్రాణాన్ని 2017 జూలై 27న ప్రజలందరి మధ్యలో ప్రాణాన్ని విడిచారని తెలియజేశారు అంతేకాకుండా భారతదేశానికి రాష్ట్రపతిగా 90% పైగా ఓట్లతో ఎన్నికైన ఏకైక రాష్ట్రపతిగా రికార్డు సృష్టించారని తెలియజేశారు అంతేకాకుండా ప్రజల రాష్ట్రపతిగా దేశానికి ఎంతో సేవనందించారని తెలియజేశారు అలాగే పద్మభూషణ్ పద్మ విభీషణతో భారత ప్రభుత్వం సత్కరించగా అంతరిక్షానికి చేసిన సేవలకు అమెరికా కు చెందిన నేషనల్ స్పేస్ సొసైటీ నుండి బ్రాన్ అవార్డు అందుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి రావు కళాశాల ఈడి తిలక్ బాబు ఎఓ సీతారామయ్య గారు వివిధ శాఖధిపతులు,బోధన నా బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

## దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు

**ఫిరంగిపురం మేజర్ న్యూస్ :** సమాజంలో వేసే ప్రతి అడుగుకూ అంగవైకల్యం అడ్డు కాదని, మనోస్థైర్యంతో ముందుకెళ్లాలనే యోచనతో దివ్యాంగులకు భవిత కేంద్రాలు శిక్షణ అందిస్తున్నాయని ఫిరంగిపురం ఎంఈఓ మహబూబ్ సుభాని అన్నారు. ఫిరంగిపురం కొత్తపేట ఎంపీపీఎస్ భవిత కేంద్రంలో మంగళవారం ప్రత్యేక అవసరాల పిల్లల తల్లిదండ్రులకు భవిత కేంద్రం సేవలు గురించి వివరించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుభాని మాట్లాడుతూ సహకారం, తోడ్పాటు అందిస్తే వైకల్యం లోటు కాబోదని సమాజ ఆలోచనలు మారిపోతాయి అని తెలిపారుకార్యక్రమంలో ఎంఈఓ -2 రవికాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ 93 జయంతి సందర్భంగా ఘన నివాళి

**తెనాలి మేజర్ న్యూస్:** భారతరత్న, భారతదేశ మాజీ రాష్ట్రపతి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ 93 జయంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆయన నివాసం వద్ద అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో ఎటువంటి రాజకీయ చరిత్ర లేకుండా రాష్ట్రపతి గా అన్ని రాజకీయ పార్టీలు బలపర్చిన మహోన్నత వ్యక్తి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్, ఆయన సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్యలు అయ్యారు. అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్



క్షిపణి, శాస్త్రవేత్త, భారతరత్న అందుకున్న విశిష్ట వ్యక్తి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ తమిళనాడు లోని రామేశ్వరంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు జైను లాబ్దీన్,ఆశియమ్మ గోప్ప సైంటిస్టు గా గోప్ప ఆదర్శ శాస్త్రవేత్త గా అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ గారు అయ్యారు. 1981న పద్మభూషణ్, 1990న పద్మవిభూషణ్ బిరుదు ఇచ్చి సత్కరించారు. 1997న కలామ్ భారతదేశపు అత్యున్నత పౌర గౌరవం భారతరత్న అందుకున్నారు. బొంబాయి ఇనిస్టిట్యూట్ & టైక్నాలజి గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది భారతదేశ 11వ రాష్ట్రపతి గా 25-07-2002న ప్రమాణ స్వీకారం చేశారు. భారత దేశ రాష్ట్రపతి గా పదవి విరమణ చేసిన తరువాత కూడా, దేశ సేవ కోసం నిరంతరం పాటు పడిన అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అనీ కందుల వేణు వర్ధన్ అన్నారు

# ఇళ్ల నిర్మాణపనులు ఇచ్చిన టైం లైన్ మేరకు జరగాలి: కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్:** హౌసింగ్ లే అవుట్స్ ల్లో ఇళ్ళ నిర్మాణ పనుల కాంట్రాక్టు పొందిన కాంట్రాక్టర్లు, స్వంతంగా నిర్మాణం చేసుకునే వారు డిశంబర్ నాటికి నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేలా హౌసింగ్, నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్ లో ఇంజినీరింగ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులు, హౌసింగ్ లే అవుట్స్ ల్లో ఇళ్ళ నిర్మాణ పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత లే అవుట్స్ వారిగా ఇళ్ళ నిర్మాణం ఏ మేరకు పూర్తి అయింది, గ్రౌండ్ లెవల్ ఎన్ని ఉన్నది, మౌలిక వసతులు, బిల్స్ చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము లభ్యత తదితర అంశాలను లే అవుట్ల వారీగా ఎమినిటి కార్యదర్శులను అడిగి తెల్సుకొని, మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్స్ ల్లో ఇళ్ల నిర్మాణపనులు కాంట్రాక్టర్ల వారీగా ఇచ్చిన టైం లైన్ మేరకు జరగాలని, నిర్మాణ పనుల కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్లు అవసరమైన కార్మికులను సిద్దం చేసుకోవాలన్నారు. అలాగే స్వంతంగా నిర్మాణం చేసుకునే వారు కూడా త్వరగా చేసుకునేలా తోడ్పాటుని అందించాలన్నారు. స్థల లబ్దిదారుల్లోని డ్వాక్రా సభ్యులకు



బ్యాంక్ ల నుండి రూ.35 వేలు ఋణం అందించేలా చర్యలు తీసుకోవాలని మెప్మా సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాస రావు, ఎస్.ఈ నాగ మల్లేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, శ్రీనివాస్, ఉపా సెల్ పిఓ బాలాజీ బాష, హౌసింగ్ డిఈఈలు, ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు, పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలి.:ఏపిడబ్ల్యూజెఎఫ్



**తెనాలి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో 50% ఫీజు రాయితీ కల్పించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఐఏఎస్ నీ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని అందిస్తూ సమాజ అభివృద్ధి ని కాంక్షిస్తూ గౌరవప్రదమైన పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వ గుర్తింపు కలిగి ప్రభుత్వ గుర్తింపు పొందిన అక్రిడేషన్ కార్డు కలిగి వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల లో పనిచేస్తూ చాలిచాలని జీతాలతో ఆర్థికంగా వెనుకబడి సమాజ శ్రేయస్సుకై ముందుకు సాగుతున్న నేపథ్యంలో జర్నలిస్టు పిల్లల భవిష్యత్తు నిమిత్తం వారి యొక్క చదువు కొరకు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు కట్టి విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత టిడిపి ప్రభుత్వంలో పాత్రికేయుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి అన్ని ప్రైవేటు పాఠశాలలో పాత్రికేయ జర్నలిస్టుల పిల్లలకు 50% డిస్కౌంట్ అందించడం జరిగింది. అయితే గత వైసిపి ప్రభుత్వంలో దీనిని అమలు చేయకపోవడం వల్ల అనేకమంది జర్నలిస్టు మిత్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని అప్పులు బాధలతో ఇబ్బంది పడుతున్న పడిన సందర్భాలు అనేకం ఈ నేపథ్యంలో నూతన కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టు పిల్లల చదువు నిమిత్తం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ అందించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి జర్నలిస్టుల యొక్క సంక్షేమం కోసం కృషి చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కన్వీనర్ కనపర్తి రత్నాకర్, జిల్లా కమిటీ సభ్యులు పట్నాల సాయి కుమార్, అజయ్ ఇండియన్, శామ్యూల్, వేముల రాజేష్, కొండవీటి పుల్లారావు, మహేష్ వరదల, సుధీర్, సయ్యద్ కరిముల్ల, యం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆహారంలో కల్తీ రోగాలతో కుస్తీ

(మొదటిపేజీ తరువాయి)

నామమాత్రపు శుభ్రత తో తినుబండారాలు తయారు చేస్తే జరగబోయే నష్టం ఎవరూ గుర్తించడం లేదు.మూడు పూటలా తిండి ఉంటే చాలు ఎట్టైనా బతకొచ్చు అనుకుంటారు మనుషులు. అందుకే ఆహారాన్ని అమృతం అంటారు. మరి అలాంటి అమృతం కల్తీ అవుతుంటే ఏం తినాలి, ఏం తాగాలో అర్థం కాని పరిస్థితి. పొద్దున్నే తెచ్చుకునే పాల పాకెట్, టీ, కాఫీ నుండి వంట నూనెలు, మసాలాలు, మసాలాలు, చపాతీ పిండి, ఉప్పు, పప్పు, చిరు ధాన్యాలు, ఆఖరికి బియ్యం కూడా కల్తీయే. ఏం తింటే ఏమవుతుందో అని భయం కలుగుతోంది. దక్షిణాది ఆహారం అనగానే అన్నం, పప్పు, సాంబార్, అప్పడం గుర్తుకొస్తుంది. ఏ కూర చేసుకున్నా, చేయకున్నా పప్పో, పప్పుచారో ఉండాల్సిందే. అలాంటి కందిపప్పు పచ్చగా కనిపించేందుకు మెటానిల్ ఎల్లో అనే రసాయనం కలుపుతున్నారు. ఆ పప్పు తినడం వల్ల న్యూరో టాక్సిసిటీ అనే నరాల వ్యాధి వస్తుంది. అసలు కారం, ఉప్పు లేనిది వంట పూర్తి కాదు. కానీ కారానికి బదులు ఇటుక పొడి, ఉప్పులో టాల్కం పౌడర్ లో మిగిలిపోయే వ్యర్థాలు కలుపుతున్నారు. ఇది కాక మిరియాల్లో బొప్పాయి గింజలు, బ్లాక్ బెర్రీ కలుపుతున్నారు. ఈ మధ్య పొత్తి కడుపు క్యాన్సర్లు ఎక్కువ ఉంటున్నాయి. ఎందుకంటే అజనోమోటో అని (చైనీస్ సాల్ట్) రుచి కోసం ఫాస్ట్ ఫుడ్స్ లో ఎక్కువగా వాడుతున్నారు. దీనివల్ల పొత్తికడుపు క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. అలాంటి నూడుల్స్ తినడం వల్ల త్వరగా ఆకలి వేయదు. ఇళ్లల్లో నిలువ పచ్చళ్ళు పెట్టుకుంటే అవి ఎక్కువకాలం పాడవకుండా ఉండడానికి ఉప్పు ఉపయోగిస్తాం. కానీ బయట దొరికే పచ్చళ్ల లో వెనిగర్ వాడుతారు. ఈ రోజు వండింది రేపు తినడం కూడా ముప్పే. రోజులు గడిచే కొద్దీ ఆహారం మీద ఫంగస్ ఏర్పడుతుంది. అలాంటివి తింటే ఆరోగ్యం పాడవుతుంది. ముఖ్యంగా నాన్ వెజ్ రెండు, మూడురోజుల పాటు నిలువ ఉన్నా కొంతమంది వేడి చేసుకుని తింటారు. దీనివల్ల గాస్ట్రో ఇంటస్టినల్ వ్యాధులు, డయోరియా వంటి సమస్యలు వస్తాయి. ఎంతో ఎక్కువ వేడి చేస్తే తప్ప దానిలో ఉత్పన్నమైన బ్యాక్టీరియా పోదు. తినుబండారాలు నిత్యావస రాలను తరచూ తనిఖీ చేస్తూ ఉండాలి. ఆహార పదార్థాల కల్తీ వల్ల చిన్న వయసులోనే క్యాన్సర్, గుండెజబ్బులు వస్తున్నట్లు కొన్ని అధ్యయనాల్లో తేలింది. తాజాగా తీసుకోవాల్సిన మాంసం కూడా నిలువ రసాయనాలతో విక్రయించడం భయం గొలుపుతోంది.

**తూతూ మంత్రంగా ఫుడ్ సేఫ్టీ తనిఖీలు..** ఆహార పదార్థాల కల్తీ పెద్ద ఎత్తున జరుగుతున్నప్పటికీ ఫుడ్ సేఫ్టీ విభాగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. మామూళ్ల మత్తులో పడి ఫుడ్ సేఫ్టీ అధికారులు తూతూమంత్రంగా నమూనాలు సేకరిస్తున్నారు. హెూటళ్లు, ఆహార పదార్థాల ఉత్పత్తి సంస్థల అక్రమాలను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడింది. నాణ్యతా ప్రమాణాలను పాటించని హెూటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులపై ఉక్కుపాదం మోపాల్సిన ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు తనిఖీలు చేపట్టకపోవడంపై నేటి దినపత్రిక సూర్య వివరణ అడగగా ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ఉన్నారు ,ఇప్పటికైనా అధికారులపై చర్యలు తీసుకుంటారా లేదా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా అనేది వేచి చూద్దాం

# శంకర్‌విలాస్ ఫ్లైఓవర్‌కి లైన్ క్లియర్

(మొదటిపేజీ తరువాయి)




ఫ్లైఓవర్ నుండి అర కిలోమీటరు పొడవు గల ఫ్లైఓవర్ దాటడానికి అరగంట కంటే ఎక్కువ సమయం పడుతుండడంతో ప్రజల కష్టాలు వర్ణనాతీతం. ఈ సందర్భంగా శంకర్ విలాస్ ఫ్లైఓవర్ విస్తరించాలని ప్రజలు ఎన్నిసార్లు డిమాండ్ చేసినా గత పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని అమరావతికి సమీపంలో ఉన్న గుంటూరు నగరంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎన్నికల ప్రచార సమయంలో మే 8 న ఈ ఫ్లైఓవర్ పై ప్రజల కష్టాలు గమనించిన ఎంపీ అభ్యర్థి పెమ్మసాని బ్రిడ్జి విస్తరణకు హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం ఫ్లైఓవర్ పై మున్సిపల్ అధికారులతో అనేక సమీక్షలు నిర్వహించిన ఎంపీ పెమ్మసాని జూలై 30న బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పూర్తి నివేదిక కేంద్ర మంత్రి నితిన్ గట్కరికి అందజేశారు. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో రెల్వే ఓవర్ బ్రిడ్జికి 98కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం తన ఎక్స్ ఖాతా ద్వారా పోస్ట్ చేశారు. గుంటూరు ప్రజలు, కూటమి ప్రభుత్వ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**గుంటూరుకు వరస కదుతున్న ప్రాజెక్టులు..** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పనిచేస్తున్న పెమ్మసాని నేతృత్వంలో గుంటూరు పార్లమెంటుకు ప్రాజెక్టులు, పరిశ్రమలు క్యూ కదుతున్నాయి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అందులో భాగంగానే మొన్న అమరావతికి రూ. 250 కోట్ల విలువైన టెక్నాలజీ సెంటర్ మంజూరు, నిన్న ప్రత్తిపాడు నియోజకవర్గంలో 100 పడకల ఈ.ఎస్.ఐ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం, నేడు శంకర్ విలాస్ నాలుగు లైన్ల విస్తరణ - ఆర్.ఓ.బి నిర్మాణానికి కేంద్రంతో ఆమోద ముద్ర వేయించడంలో ఎంపీ పెమ్మసాని సఫలీకృతులయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు గుంటూరులోని సంబంధిత శాఖాధికారులతో పెమ్మసాని పలు సమీక్ష సమావేశాలు నిర్వహించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం తోనూ అనేకసార్లు సమావేశాలు జరిపారు

**టిడిపి నాయకుడు తాళ్ల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ**

**గాలికి వదిలేసిన గత ప్రభుత్వం..** జగన్ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టులు పరిశ్రమల కోసం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పందించినా సరే అప్పటి పాలకులు రాష్ట్ర అభివృద్ధికి మొగ్గుచూపులేదు. 2021 లో గుంటూరు పార్లమెంటు పరిధిలోని 38 నిర్మాణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తన ఆమోదం తెలియజేస్తూ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో చివరి ప్రాధాన్యత క్రమంలో శంకర్ విలాస్ వంతెన నిర్మాణం కూడా ఉంది. అయితే జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆయా ప్రతిపాదనలు అన్నీ వెనక్కి వెళ్ళిపోయాయి.

**ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిత్రం..** వంతెన నిర్మాణానికి ఇరువైపులా 120 అడుగుల స్థలం అవసరం అవుతుంది. ప్రస్తుతం జీ ఏం సీ కి 105 అడుగుల వరకు స్థలం ఉంది. మొత్తం మీద 7,324 చదరపు గజాల స్థలం సేకరించాల్సి ఉంటుంది. విస్తరణలో భాగంగా కుడివైపున 66, ఎడమవైపున 55 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుంది. భూములు కోల్పోయే వారికి టీ డీ ఆర్ బాండ్లు జారీ చేస్తారని చెప్తున్నారు.

వంతెన నిర్మాణానికి ఇరువైపులా 120 అడుగుల స్థలం అవసరం అవుతుంది. ప్రస్తుతం జీ ఏం సీ కి 105 అడుగుల వరకు స్థలం ఉంది. మొత్తం మీద 7,324 చదరపు గజాల స్థలం సేకరించాల్సి ఉంటుంది. విస్తరణలో భాగంగా కుడివైపున 66, ఎడమవైపున 55 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుంది. భూములు కోల్పోయే వారికి టీ డీ ఆర్ బాండ్లు జారీ చేస్తారని చెప్తున్నారు.

# హౌసింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హౌసింగ్ ఏఈ లను సమన్వయం చేసుకొని సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీల ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఇనుము అందుబాటులో ఉందని, ఇసుక సైతం సంబంధిత లే అవుట్లోను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూఫ్ లెవల్ లో ఉన్న ఇళ్ళను లబ్ధిదారులు తక్షణమే పూర్తి చేసుకోనేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మంజూరు చేసిన కిచెన్ గార్డెన్లు, టాయిలెట్లు రిపేర్లు, మంచినీటి సౌకర్యం , రెయిన్ వాటర్ హార్వేస్టింగ్ పనులను సంబంధిత ఇంజనీరింగ్ శాఖ ల ద్వారా వెంటనే ప్రారంభించేలా ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాల న్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూఫ్ వాటర్ హార్వేస్టింగ్, సీసీ రోడ్లు, పంటకుంటలు ఏర్పాటు ద్వారా పనిదినాలు పెంచేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు.

# జాషువా జాతీయ సాహితీ పురస్కారానికి డాక్టర్ ప్రజ్ఞా చారి ఎంపిక

**తెనాలి మేజర్ న్యూస్ :** రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీ రత్న డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారిని నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జాతీయ స్థాయి సాహితీ పురస్కారానికి ఎంపిక చేసినట్లు, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె బి బాబు ఒక ప్రకటన లో తెలిపారు. దశాబ్దాల కాలంగా తెలుగు భాష సేవ చేస్తున్న ప్రముఖ కవులను, సామాజిక సేవకులను మా సంస్థ గుర్తించి వారి సేవలకు ప్రతిఫలముగా జాతీయస్థాయి పురస్కారాలు ఈనెల 20వ తేదీ ఆదివారం నాడు సత్తెనపల్లి ఐఏఎం హాల్ నందు ప్రధానం చేయనున్నట్లు వారిలో డాక్టర్ నూతన పూర్ణ ప్రజ్ఞాచారి ఒకరిని తెలిపారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబం నుండి వచ్చి మిస్సైల్ మ్యాన్ అఫ్ ఇండియాగా ఎదిగిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ. పి. జె అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ షేక్ మీరావలి అన్నారు. మండలంలోని కేశనుపల్లి గ్రామ శివారులోని ఈశ్వర్ కాలేజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సీ ఈ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ ఎ. పి. జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం విగ్రహానికి అయన పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళ్ళశాల కార్యదర్శి షేక్ కరీం మొహిద్దీన్, మేనేజంగ్ డైరెక్టర్ మస్తాన్ షరీఫ్, ప్రిన్సిపాల్ డాక్టర్ యం. నాగమల్లేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సైన్టీస్టులుగా ఎదగాలని ఎన్ ఈ సీ కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు అన్నారు. స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం భారత రత్న డాక్టర్ ఎ. పి. జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం విగ్రహానికి అయన పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



పట్టణంలోని పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీదా కృష్ణ ప్రసాద్, రవికిషోర్, సత్యం, కాజా, భరత్,ప్రేమ్, కొండలు సుబ్బు పాల్గొన్నారు.

## ఘనంగా "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' జయంతి వేడుకలు..




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి భారతరత్న స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీలలోని రాష్ట్ర, పార్లమెంటు, నియోజకవర్గం, వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు మండలం గారపాడులో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలతో పాటు 2 లక్షల రూపాయలతో నిర్మించనున్న గోకులం షెడ్డులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలను మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిగూడెం పల్లె పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

- రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం
- మళ్లీ మన గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయి : కన్నా



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సత్తనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రెడ్డిగూడెం గ్రామాల్లో నిర్వహించడం జరిగింది, గ్రామానికి 10 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పశువుల పెంపకం కోసం గోకులం షెడ్ ప్రవేశపెట్టింది అందులో భాగంగా లబ్ధిదారులకు గోకులం షెడ్డు కు శంకుస్థాపన చేశారు, గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు, రాష్ట్ర ప్రభుత్వం చే సబ్సిడీ ద్వారా వచ్చిన తైవాన్ స్ప్రేర్లు పంపిణీ చేశారు, అనంతరం స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తుందని పేర్కొన్నారు, గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పనులకు గాను సుమారు 4,500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు, గత ఐదేళ్ల వైసిపి పాలనలో నష్టపోయిన టిడిపి పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటామని కన్నా తెలిపారు, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని తెలిపారు, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని, పనులు వేగంగా జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు, ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు అధికారులు పాల్గొన్నారు,

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం పల్లె పండుగ సందర్భంగా మాచర్ల మండల పరిధిలోని భైరవనిపాడు, జమ్మలమడక గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో రహదారులు అస్తవ్యస్తంగా మారాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం రహదారులు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చారు. ఎన్డీఏ కూటమి హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులతోపాటు తాగు నీటి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు నేరెళ్ల వీరస్వామి, కూరాకుల కోటేశ్వరరావు, గుండాల శ్రీనివాసరావు, గోపిరెడ్డి,జల్లెల కొండలు, గోవిందయ్య, అధికారులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియపై సమీక్ష



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక గుంటూరు రోడ్డు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణ-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు అంశంపై మంగళవారం పట్టణంలోని వార్డు ఇన్చార్జీలు మరియు నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల నమోదు ప్రక్రియ గురించి నాయకులతో చర్చించి త్వరితగతిన ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని పార్టీ కార్యకర్తలు, నాయకులకు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జీలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు, ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన కన్నా ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు,ఈ సందర్భంగా ప్రజలు నా దృష్టికి కొన్ని సమస్యలు తీసుకువచ్చారని అందులో గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు ఉన్నాయని, సమస్యలు తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశానని. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శం కావాలి

**మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పల్నాడు రోడ్ లోని ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి మాజీ ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివంగత నేత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేసిందాన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ ఆయన జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలకు ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహిస్తున్నామనిచెప్పారు. అదేవిధంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గొప్ప మేధావని భారతదేశానికి అమూల్యమైన సేవలు అందించిన గొప్ప క్షిపణి శాస్త్రవేత్త యని కొనియాడారు. చిన్న స్థాయి నుంచి రాష్ట్రపతి స్థాయికి కేవలం తన తెలివితేటలను, మేధాశక్తితోను ఎదిగారన్నారు. రాజకీయంగా కానీ ఆర్థికంగా గాని ఎటువంటి అండదండలు లేకపోయినప్పటికీ కేవలం ఉన్నత చదువులు చదువుకొని భారతదేశానికి క్షిపణి పరిజ్ఞానాన్ని అందించిన మహా మేధావన్నారు. మిస్సైల్ మ్యాన్‌గా పేరుపొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఈనాటి యువతరానికి ఆదర్శం కావాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులు అర్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలుపు తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఖాజావలి మాస్టర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, ఎంఐఎం పార్టీ నాయకులు షేక్ మౌలాలి, షేక్ కరీముల్లా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటేనపాటి గాబ్రియల్, అచ్చి శివ కోటి, షబ్బీర్, సయ్యద్ ఖాదర్బాషా, సయ్యద్ ఖాజా, గౌస్, సయ్యద్ జాఫర్, ముద్దా కరిముల్లా, అల్లా బక్షు, ఇమామ్ భాష, తురక నాగుల్ మీరా, బహదూర్, కే.ప్రసాద్, కే.చిన్న వెంకటేశ్వర్లు, యువజన విభాగం జిల్లా కార్యదర్శి బూదల కళ్యాణ్, వైఎస్ఆర్ యూత్ శివరాత్రి అశోక్, ఎస్సీ జిల్లా విభాగం నాయకుల చిన్న బాబు, తంగిరాల రాజారెడ్డి, రుక్మిణి బాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి శ్రీచక్ర సిమెంట్స్‌కు బెస్ట్ క్వాలిటీ అవార్డు







**కారంపూడి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కారంపూడి శివారులోని శ్రీ చక్ర సిమెంట్స్ కు బెస్ట్ క్వాలిటీ అవార్డు దక్కింది. గత నలభై సంవత్సరాలుగా సిమెంట్స్ రంగంలో దేనిలోను రాజీ పడకుండా వినియోగదారులకు నాణ్యత కలిగిన సిమెంట్ ను అందిస్తూ ఎంతో పేరు ప్రాఖ్యతలు శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం దక్కించుకుందని. ఈ నేపథ్యంలో వరల్డ్ స్టాండర్డ్స్ డే సందర్భంగా భారతీయ ప్రామాణిక సంస్థ ద్వారా బెస్ట్ క్వాలిటీ అవార్డు శ్రీచక్ర సిమెంట్స్ కు దక్కింది. ఈ సందర్భంగా కర్మాగార ప్రతినిధి వి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ సంస్థను ఎన్నో సంవత్సరాలు గా అందరిస్తూ వస్తున్నా కాస్టమర్లకు, వినియోగదారులకు, పంపిణిదారులకు, మార్కెటింగ్ సభ్యులకు తాము ఎప్పుడు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా అయన తెలిపారు. శ్రీచక్ర సిమెంట్స్ ఇంత క్వాలిటీ అందిస్తున్నమంటే దానివేనుక యాజమాన్య నిరంతర శ్రమ, ఉద్యోగస్తులు కఠోర శ్రమ, ముఖ్యంగా మార్కెటింగ్ కృషి నేపథ్యంలోనే ఈ అవార్డు దక్కినట్లు అయన తెలిపారు. రానున్న రోజులలో మరింత మంచి క్వాలిటీ నాణ్యత అందించడంలో రాజీ పాడబొమని ప్రతిఒక్క కాస్టమర్ కు, వినియోగదారులకు, పంపిణిదారులకు తాము జవాబుదారిగా ఉంటామని శ్రీచక్ర సిమెంట్స్ ఎప్పటికి నాణ్యత విషయంలో రాజీపడదని ఎన్నో సంవత్సరాల నుండి మమ్మల్ని అందరిస్తున్న ప్రజలకు, వినియోగదారులకు, మార్కెటింగ్ వారికీ ఈ సందర్భంగా శ్రీచక్ర సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీచక్ర సిమెంట్స్ కర్మగార ప్రతినిధి వి. రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బాలమురళీ కృష్ణ, సి. ఎస్. ఓ బి.ఎస్ లింగమూర్తు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** గ్రామాలను అబివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మంగళవారం రొంపిచర్ల మండలంలోని అన్నవరం, రొంపిచర్ల, కొనకంచివారిపాలెం, గోగులపాడు గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాద అరవిందబాబు ఆయా గ్రామాలలో వివిధ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, పులుకూరి జగ్గయ్య, శాఖమూరి రామూర్తి, కుంపటి రవి, మొండితోక రామారావు, వడ్లమూడి కిషోర్, రొంపిచర్ల మండలం కూటమి నేతలు మహిళలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఐదేళ్లు చేసిన అరాచకాల నుంచి వైకాపా నాయకులెవరూ తప్పించుకోలేరు: ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట నియోజకవర్గం లోని యడ్లపాడు మండలం చెంఘీజ్‌ఖాన్‌పేటలో మంగళవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పల్లె పండగ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల నిర్మాణాలకు భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. కొండవీడు మేజర్ కాల్వ పరిధిలోని రైతులు ఎమ్మెల్యే ప్రత్తిపాటిని కలిశారు. కొండవీడు మేజర్ కాల్వలో చెత్త పేరుకుపోవడంతో పాటు కొన్నిచోట్ల లీకేజీల బెడదతో పొలాలకు సక్రమంగా నీరందడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. లీకులు ఏర్పడి నీరు వృథాగా పోతుందని, ఫలితంగా దీని పరిధిలోని వందలాది ఎకరాలకు సాగునీరందడం కష్టమవుతోందని చెప్పారు. క్షేత్రస్థాయి నుంచే ఎన్నెస్పీ డీఈకి ఫోన్ చేసి సమస్య తీవ్రతను ఎమ్మెల్యే ప్రత్తిపాటి వివరించారు. తక్షణమే కొండవీడు మేజర్ కాల్వలో చెత్త తొలగించి లీకులకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పంట కాల్వలకు మరమ్మతులు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీపై అందించే డ్రోన్లు, ఇతర పరికరాల విషయమై వ్యవసాయశాఖ ఏడీఈతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైకాపా – కూటమి ప్రభుత్వానికి మధ్య తేడా ఏంటో తెలుసుకోవడానికి పల్లె పం డగ వంటి కార్యక్రమాలే ఉదాహరణ అన్నారు. చేసిన తప్పులకు ఈ అయిదేళ్లు వాళ్లకు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టే తిరగడానికి సరిపోతుందని ఎద్దేవా చేశారు.

## జగన్‌ను జీవితాంతం జైలులో పెట్టినా నాసిరకం మద్యం పాపం పోదు : ఎమ్మెల్యే జీవీ



**రావులాపురం, గండిగనుములలో పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్న జీవీ, మక్కెన**

**వినుకొండ మేజర్ న్యూస్ :** జే-బ్రాండ్ల జగన్ రెడ్డిని జీవితాంతం జైల్లో పెట్టినా మద్యం కుంభకోణంలో అతడు చేసిన పాపాలు పోవని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అయిదేళ్లు ప్రజల రక్తమాంసాలతో వ్యాపారం చేసిన రాక్షసుడికి అసలు కూటమి ప్రభుత్వం విధానాలపై మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. జగన్ దుర్మార్గపు విధానాలను సంస్కరించి అత్యంత పారదర్శకంగా నూతన విధానం తీసుకువస్తే పసలేని పిచ్చి విమర్శలు చేస్తున్నారని మంగళవారం ధ్వజమెత్తారు.పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా బొల్లాపల్లి మండలం రావులాపురం, గండిగనుములలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీవీ భూమి పూజ నిర్వహించి శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన జగన్ పాలన లో నాసిరకం మద్యం సరఫరా చేసి 30 వేల మంది అక్కాచెల్లెళ్ల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.50 ఉన్న మద్యం రూ.250 చేసి దోచుకుంది వాస్తవం కాదా అని నిలదీశారు . రాష్ట్ర ప్రజలు ఆ జగన్, ఆ అవినీతి ప్రభుత్వం వద్దని ఇంటికి సాగనంపారని గుర్తు చేశారు. నాడ జగన్‌రెడ్డి తెచ్చిన తప్పుడు విధానాన్ని పూర్తిగా సంస్కరించి.. పారదర్శక విధానం తెస్తే దానిపైనా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రూ.99కే నాణ్యమైన మద్యాన్ని అందజేయబోతున్నారన్నారు. టెండర్లు పిలిచి లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయించారని, కలెక్టర్లు, ఐఏఎస్‌ల సమక్షంలో పారదర్శకంగా చేశారన్నారు. దీనికి పూర్తివిరుద్ధంగా సాగిన జగన్ జమానాలో అయిదేళ్లపాటు డిజిటల్ పేమెంట్లకు కూడా అవకాశం ఇవ్వకుండా వాళ్ల కొంపలు, గోదాములన్నీ నోట్ల కట్టలతో నింపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం, కల్తీ మద్యాలు తాగి ప్రజల ఆరోగ్యాలు గుల్ల అయ్యాయని, ఆస్పత్రుల ఖర్చులు తడిసిమోపెడయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దిల్లీలో 100కోట్ల మద్యం అవినీతి కేసులో సీఎంగా ఉన్న కేజ్రీవాల్‌ను నెలల పాటు జైలులో పెట్టారని, ఆ లెక్కన చూస్తే లక్షకోట్లు కొట్టేసిన జగన్‌ను ఎన్ని జైళ్లలో పెట్టాలి? ఎన్ని రోజులు చిప్పకూడు తినిపించాలని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌రెడ్డి ల్యాండ్, శ్యాండ్, మైన్స్‌లో ఎంత కొల్లగొట్టారో అన్ని బయటకు వస్తాయని, ఇప్పటికే సీఐడీ కేసులు పెట్టిందన్నారు. లిక్కర్ కేసులో అతడి ఆత్మ వాసుదేవరెడ్డిని కీలుబొమ్మగా పెట్టి కథ నడిపించారన్నారు. ఆ కేసులో ఎప్పటికైనా జగన్‌రెడ్డి కూడా జైలుకుపోవడం ఖాయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే వైకాపాకు సింగిల్ డిజిట్ కూడా ఉండదని హెచ్చరించారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం కోసం నిరంతరాయంగా కృషి చేస్తుందన్నారు ఎమ్మెల్యే జీవీ. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండగ నిర్వహిస్తున్నామని, ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్ల చొప్పున నిధులు కేటాయించారన్నారు. కార్యక్రమంలో పెమసాని నాగేశ్వరరావు, హనుమాన్ నాయక్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యూనిఫామ్ అందజేత



**వినుకొండ మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికులకు రెండు వందల మందికి 20000/- విలువ చేసే యూనిఫామ్ ను అందచేయడం జరిగినది. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస చంద్ర బోస్ చేతుల మీదగా యూనిఫామ్ ను అందజేయడం జరిగింది . వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యులు సమాజం అభివృద్ధి కొరకు తమ వంతుగా చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలను కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాలు మనసుకు ప్రశాంతతను కలుగజేస్తాయని, మరొకరికి ఆదర్శంగా ఉండేందుకు దోహదపడతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ శ్రీకాంతరెడ్డి సెక్రటరీ ఏరువ వెంకటనారాయణ ట్రెజరర్ ఎస్.కె మస్తాన్ మాజీ ప్రెసిడెంట్లు ముత్తినేని గిరిబాబు చిరుమామిళ్ల. కోటేశ్వరరావు, అలా. శ్రీనివాసరావు, బత్తుల. శ్రీనివాసరావు,, సాధినేని. శ్రీనివాసరావు, నాగరాజు పెనుగొండ. రాజేష్, మాదాల హనుమంత్రావు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని తురకపాలెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ షేక్ మాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. టిడిపి సీనియర్ నాయకులు మాబు కుటుంబాన్ని గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు పరామర్శించి సానుభూతిని వ్యక్తపరిచారు. మాబు కుమారుడు షేక్ మాబు వలికి 25 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా మంగళవారం అందజేశారు. ఆయన వెంట తురకపాలెం మాజీ సర్పంచ్ షేక్ మాబు వలి ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ షేక్ మాబు వలి మాట్లాడుతూ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని ఆయన అన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి అండగా ఉండే నాయకులు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అని ఆయన అన్నారు. మాబు కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు తురకపాలెం టిడిపి నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే..



**వినుకొండ మేజర్ న్యూస్ :** గ్లోబల్ హ్యాండ్ వాష్ డే (ప్రపంచ చేతుల పరిశుభ్రత డే)ను మండల కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో పి.పుట్టారెడ్డి పాల్గొని హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించడం, చేతులు పరిశుభ్ర చేసుకోవడం 7 స్టెప్పులు సిహెచ్ఓ ఝాన్సీ లక్ష్మి ప్రాక్టికల్ గా వివరించారు. ఎంపీడీవో పుట్టా రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం,"మన ఆరోగ్యం మన చేతుల్లోనే", చేతుల శుభ్రతఆరోగ్య భద్రత" నా ఆరోగ్యం నా చేతుల్లో " అంటూ నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞ చేయించడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్, ఎంపీపీ స్కూల్ చీకటీగలపాలెం విద్యార్థిని విద్యార్థులు ,ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. విజయ లక్ష్మి, ఈవో. పి ఆర్ డి సుందర రెడ్డి సూపరిండెంట్ రవి, మండల ఆఫీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఝాన్సీ లక్ష్మి, టీచర్స్ పద్మావతి, సుబ్బాయమ్మ, హైమారావ్, కాసిం పీరా,చిన్న పాపారావు, అంగన్వాడి వర్కర్స్ సుధా, కరిమున్ పాల్గొన్నారు.

## దిశా ప్రొటెక్టన్ నూతన అధ్యక్షురాలిగా రామలక్ష్మి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా నూతన అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన కాసా రామలక్ష్మి నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు బి. వి రాజు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు మంగళవారం ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రామలక్ష్మి నాయుడు మాట్లాడుతూ దిశా ప్రొటెక్షన్ ద్వారా జిల్లాలోని మహిళకు, బాలికలకు బాసటగా నిలుస్తానన్నారు. రాజ్యాంగ బద్దంగా మహిళలకు రావాల్సిన హక్కులపైన పోరాడుతానని చెప్పారు. కాసా రామలక్ష్మి నాయుడు నియామకం పట్ల జిల్లాలోని పలు స్వచ్చంద సమస్థలు, మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## గ్రంథాలయంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**ఈపూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని ఈపూరు శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయ నిర్వాహకులు జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం పాఠశాల విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. తొలత మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి శ్రీనివాసరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇది సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15 రామేశ్వరంలోని ధనుష్కోటిలో సామాన్య కుటుంబంలో పుట్టిన ఆయన పట్టుదల, క్రమశిక్షణ, జ్ఞాన జిజ్ఞాస, శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా తన సేవలను ఈ జాతికి అందించారు. పద్మం భూషణ్, పద్మ విభూషణం తోపాటు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను అందుకోవటం జరిగింది. ఒక పేద కుటుంబంలో జన్మించి భారతదేశంలో అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అలంకరించారన్నారు. నేటి యువత అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఎన్నో ఉన్నత శిఖరాల అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగాకర్షణ బుట్టలపై రైతులకు అవగాహన



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం గ్రామంలో రైతు సేవ కేంద్రం 1, 2 పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారిని కే.రమమ్మా ప్రత్తి పంటలో ఎకరానికి 6 నుంచి 8 వరకు పక్షిస్తావరాలు, మరియు లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా గులాబీ రంగు పురుగు ఉధృతిని తెలుసుకోవచ్చని తెలిపారు. మినుము, మిరప పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. రైతు సేవ కేంద్రం 1 లో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. రైతుల సమస్యలను పొలం పరిశీలనతో పాటు రైతు సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను ఆమె సూచించడం జరిగింది. ప్రస్తుతం వర్షాలు పడుతున్న దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ అధికారిని రామమ్మ తో పాటు, వ్యవసాయ సహాయకులు ఎం. కరుణ కుమారి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు యం.కరుణ కుమారి, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏ.ఓ శ్రీనివాసరెడ్డి



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి యన్ శ్రీనివాస రెడ్డి, తనిఖీ చేయటం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు పుస్తకాలు పరిశీలించారు. ఎవరైనా ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలియచేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి అని చెప్పారు. అలాగే రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే ఈపాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలియజేశారు.

## కొచ్చర్ల గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాలు



**ఈపూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం మండలంలోని కొచ్చర్ల గ్రామంలో మంగళవారం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడివో కె ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామసభలో అనుమతి పొందిన గ్రామంలోని సిసి రోడ్లకు,మినీ గోకులాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఐనాల కోటేశ్వరరావు, నెల్లూరి శివరామయ్య, నెల్లూరు శాంతారావు, తూమాటి రామకోటేశ్వరరావు, నలబోతుల చిన్న వీరయ్య జనసేన పార్టీ నాయకులు నిస్సంకరరావు అంకారావు,శీలం నరసింహారావు, నిశంకరరావు పిచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** వేధింపుల వైసిపి ప్రభుత్వం పోయి కూటమిలో భాగస్వామ్యమైన టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కార్మికులు ఉద్యోగులలో ఆనందం కొన్ని రోజులకే ఆవిరైదని అత్తెసరుగా ఉన్న వేతనాలు పెంచి కనీస వేతనాలు అమలు చేస్తారన్న ఆశలు అడియాసలు చేస్తూ ఉద్యోగాల నుండి తొలగించడంతో ఉద్యోగులు కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఏపి మున్సిపల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మరియు రాష్ట్ర కార్యదర్శి బి.ముత్యాలరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులను కార్మికులను 55 మందికి పైగా అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ ఉద్యోగులు కార్మికులు చేపట్టిన నిరసన 13 రోజుకు చేరుకోగా మంగళవారం నుండి రీలే నిరాహారదీక్షలు చేపట్టారు. దీక్షలో కూర్చున్న ఉద్యోగులకు కార్మికులకు ఉమామహేశ్వరరావు, ముత్యాలరావు లు పూల మాల వేసి దీక్షలు ప్రారంభింపచేశారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగం కావాలంటే ఎమ్మెల్యే సిఫార్సు లెటర్ తెచ్చుకోవాలని అధికారులు చెప్పటం సిగ్గుచేటని దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఉద్యోగులకు కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాజకీయ వేధింపులు తమ ప్రభుత్వంలో ఉండవని ప్రకటించడం ప్రచారఆర్భాటం కోసమేనని క్షేత్ర స్థాయిలో రాజకీయ వేధింపులు వారికి తెలిసే జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తొలగించిన ఉద్యోగులను కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ముత్యాలరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విధానాలకు భిన్నంగా ఉద్యోగులపై కార్మికులపై వైసిపికి చెందిన వారని నెపంతో తొలగించడం సరైనది కాదన్నారు. తొలగించిన ఉద్యోగులను కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ నిరసన దీక్షలు చేసే ఉద్యోగులను కార్మికులను మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఇటువంటి దుశ్చర్యలు మానుకోకపోతే పురపాలక సంఘ కార్యాలయాన్ని ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో యూనియన్ ఇంజనీరింగ్ విభాగం పట్టణ అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు, ఉద్యోగులు బత్తుల నాగమల్లేశ్వరి, శివరాత్రి రమాదేవి, షేక్ మహబూబ్ సుభాని, షేక్ మహబూబ్ బాషా, షేక్ సైదా, పోలూరి రమణ, షేక్ మహబూబ్ సుభాని,అక్కి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నవతరానికి స్ఫూర్తి అబ్దుల్ కలాం



**రెంటచింతల మేజర్ న్యూస్ :** సామాన్య కుటుంబంలో జన్మించి, అత్యున్నత శిఖరాలను అధిరోహించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం నవతరానికి స్ఫూర్తి అని కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు అన్నారు. అబ్దుల్ కలాం 93వ జయంతిని స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ ఎస్. మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయంకృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు, అసామాన్యుడు కాగలరని కలాం నిరూపించారన్నారు. అలాగే ఒక పేపర్ బాయ్ శాస్త్రవేత్త కాగలడని, రామేశ్వర్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు వెళ్లగలడని నిరూపించారన్నారు. కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి అన్న కలాం సందేశం యువతకు తారక మంత్రం అన్నారు. దేశ రక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించిన మిసైల్ మ్యాన్ అబ్దుల్ కలాం క్షిపణి శాస్త్ర విజ్ఞాన రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు గోరంట్ల లింగయ్య మాట్లాడుతూ ప్రజల రాష్ట్రపతిగా గుర్తింపు పొందిన అబ్దుల్ కలాం తన జీవితంలో ఎక్కువ సమయం విద్యార్థులను సరైన మార్గంలో నడిపించేందుకు అంకితం చేశారన్నారు. ఎంతోమంది విద్యార్థులకు ఒక గైడ్ గా ఉండి స్ఫూర్తిని నింపారన్నారు. ఆయన నేర్పిన పాఠాలు, బోధ యువతపై చెరగని ముద్ర వేసిందన్నారు. యువత ఎన్నో అద్భుతాలు సాధిస్తుందని దృఢంగా నమ్మే ఆయన టెక్నాలజీతో కూడిన విద్య దేశాభివృద్ధికి బాట వేస్తుందని విశ్వసించే వారన్నారు. ప్రిన్సిపల్ ఎస్. మోహన్ మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, సామాజికవేత్తగా, మానవతావాదిగా ప్రపంచానికి విలువైన సేవలు అందించారన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తగా ఎదిగి, దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టి ఆదర్శ వ్యక్తిగా కలాం నిలిచారని, విద్యార్థులు కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల వాడకాన్ని తగ్గించాలి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** నేలలో సేంద్రియ కర్బణం ఎంచుకోవడం వల్ల భూ ఉపరితల ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని, అజోస్పిరిల్లమ్, పొటాష్ రిలిజింగ్ బ్యాక్టీరియా వాడటం వలన 40% ఎరువుల వాడకం తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారిని ఎం అరుణ అన్నారు. మంగళవారం ముప్పాళ్ళ మండలం రుద్రవరం, తొండపి గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఏ ఓ మాట్లాడుతూ అధిక వర్షాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ప్రత్తి లో గులాబీ రంగు పురుగు నివారణ గురించి వివరించారు. అధిక వర్షాల సమయంలో 13.0.45, పొటాషియం నైట్రేట్ వర్షం తర్వాత వాడాలని తెలియచేసారు. కార్యక్రమంలో పశు వైద్యులు బిల్లా కోటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జి.రాజేష్, ఎం.నీలిమ, ఆయా గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న ఏ.డి, ఏ.ఒ




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** మండలములోని కోనంకి మరియు పాతగణేశునిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో ముందుగా సహాయ వ్యవసాయ సంచాలకులు పిడుగురాళ్ల, ఏ.డి బి. శ్రీ కృష్ణదేవరాయలు మాట్లాడుతూ వ్యవసాయశాఖ అందించే వివిధ రకాల పథకాలు మరియు సేవలు అయినటువంటి పచ్చిరొట్ట విత్తనాల సరఫరా, రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచుట, పంట నమోదు వలన ఉపయోగాలు మరియు పంటలబీమా గురించి వివరించడం జరిగింది. అలాగే, ఉద్యాన శాఖ వారు అందించే వివిధ రకాల పథకాలు అయినటువంటి హైబ్రిడ్ వెజిటేబుల్ ప్రొడక్షన్, హార్టికల్చర్ ఏరియా ఎక్సపాన్షన్ ప్రోగ్రామ్ గురించి వివరించి, ఉద్యాన పంటల సాగుకు అందించే ప్రోత్సాహకాల గురించి వివరించారు. అలాగే, బిందు సేద్యం మరియు తుంపర సేద్యం పై ఉత్సాహం ఉన్న రైతులకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పరికరాలు సబ్సిడీలో అందిస్తారు అని కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాలకి వెళ్లి తమ పేర్లు నమోదు చేయించుకోవాలి అని తెలియజేశారు గ్రామసభ అనంతరం, క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఎన్ శ్రీనివాస్ రెడ్డి వరి పొలాలలో ఆకు చుట్టు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది కాబట్టి ఐదు శాతం వేప గింజల కషాయం లేదా అజాడిరెక్టిన్ 10000, 200 మిల్లీ లీటర్ల/ ఎకరానికి లేదా క్లోరిఫైరిఫాస్ 500ఎంఎల్/ ఎకరానికి లేదా కార్టఆప్హైడ్రోక్లోరైడ్ 400గ్రాములు / ఎకరానికి పిచికారి చేసుకున్నట్లయితే ఆకు చుట్టు పురుగును నివారించుకోవచ్చు అని తెలియజేశారు. జిల్లా వనరుల కేంద్రం, నరసరావుపేట వ్యవసాయ అధికారి పి.ప్రవీణ్ కంది పంటను ఆశించు చీడపీడలు మరియు వాటి సస్యరక్షణ గురించి సవివరంగా తెలియజేశారు అలాగే మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడవద్దు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ గురవయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు రాజశేఖర్, ఉమామహేశ్వరరెడ్డి గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

# జనం సొమ్ముతో జగన్ సోకులు : మన్నవ మోహన కృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

డబ్బులిచ్చి పేటీఎం బ్యాచ్ చేత వీరుడు... శూరుడు అని ప్రచారం చేయించుకునే జగన్‌రెడ్డి... తాను కట్టుకున్న తాడేపల్లి ప్యాలెస్‌లో ఐదేళ్ల పాటు పిల్లిలా భయం భయంగా బతికాడు అనేది పచ్చి వాస్తవం. ప్రజల సొమ్ము దోచుకున్న దోపిడీ దొంగ జగన్... తాను దాక్కోడానికి ఇంటి చుట్టూ ఎత్తైన ఐరన్ ఫెన్సింగ్ నిర్మాణం కోసం రహస్య జీవో ఇచ్చుకొని ఏకంగా రూ.12.85 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేశాడంటే ప్యాలెస్ పులి ఎంతలా భయపడ్డాడో అర్థం చేసుకోవచ్చునని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. తాడేపల్లి ప్యాలెస్‌కు నగిషీలు చెక్కేందుకు ఇచ్చిన రహస్య జీవోలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయని, ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇంకెన్ని రహస్య జీవోలు ఉన్నాయో అర్థం కావడం లేదన్నారు. ఈ మేరకు మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మోహనకృష్ణ మాట్లాడుతూ... 'ఇసుప కంచె కోసం రూ.12.58 కోట్లు, ఎగ్ ఫప్‌లు కోసం రూ.3.6 కోట్లు, ప్యాలెస్‌లో ఏలుకలు పట్టేందుకు రూ.1.36 కోట్లు, పొలం పాస్ బుక్‌పై తన ఫోటో కోసం రూ.13 కోట్లు, గ్రానైట్ రాళ్లపై రూ.700 కోట్లు, రిషికొండ ప్యాలెస్ నిర్మాణం కోసం రూ.600 కోట్లు, వైసీపీ రంగుల కోసం రూ.3000 కోట్లు ఖర్చు'



ఇలా మంది సొమ్ముతో జల్సాలు చేసుకున్న జగన్... తాను పేదల పక్షపాతిని అంటూ డబ్బా కొట్టుకోవడం విచిత్రంగా ఉందన్నారు. 2019 ఎన్నికలకు ముందు తాడేపల్లిలో ఇల్లు కట్టుకుని రాజధాని ఇక్కడే ఉంటుందని జనాన్ని నమ్మించి వంచించిన వ్యక్తి... ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ఆ తాడేపల్లి ప్యాలెస్‌ను సీఎం క్యాంపు కార్యాలయంలోగా మార్చుకుని కోట్ల రూపాయల ప్రభుత్వ ఖర్చుతో ఇంద్ర భవనంగా తీర్చిదిద్దుకున్నారు. ప్రత్యేక హెలిప్యాడ్, ఆలయాల సెట్టింగ్‌లు, కళ్లు చెదిరే ఫర్నిచర్, అత్యంత విలాసవంతమైన సదుపా యాలు ఇలా కోట్ల రూపాయాల ప్రజధానాన్ని దోచుకున్నారు. తన ప్యాలెస్ పక్కగా వెళ్లే ప్రభుత్వ రహదారిని మూసివేసి సొంతం చేసుకున్నారు. రూ.2లక్షలు విలువ చేసే అసెంబ్లీ ఫర్నిచర్‌ను తన సొంతానికి వాడుకున్నారన్న అభియోగం మోపి మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావును వెంటాడి వేధించి పొట్టనబెట్టుకున్న జగన్... ఇప్పుడు వందల కోట్లకు పైగా ప్రజాధనాన్ని ఖర్చుచేసి సొంత భవనానికి హంగులు సమకూర్చుకున్న జగన్‌ను ఏం చేయాలి? అడ్డగోలు ఖర్చు చేసిన అధికారులను ఏం చేయాలి? అని మోహనకృష్ణ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో జగన్ తాడేపల్లిలోని సొంత ఇంటినే క్యాంపు ఆఫీసుగా మార్చేసుకుని సకల రాజభోగాలు అనుభవించారు. నియంతను తలపించేలా పరిపాలన సాగించిన జగన్... ఇప్పుడు అమాయకుడిలా నిస్సిగ్గుగా మాట్లాడటం అత్యంత బాధాకరం. ఐదేళ్ల పాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకున్న సొమ్మును కూటమి ప్రభుత్వం వడ్డీతో సహా వసూల్ చేయాలని మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

## అపార్ట్‌మెంట్ పై నుండి పడి విద్యుత్ శాఖ ఉద్యోగిని మృతి



**మాచర్ల మేజర్ న్యూస్ :** అపార్ట్మెంట్ పై నుండి పడి మహిళ మృతి చెందిన ఘటన మంగళ వారం పట్టణంలో చోటు చేసు కుంది. వివరాలిలా ఉన్నాయి. మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి టెంపుల్ ఎదురు అఖిల అపార్ట్మెంట్ నాల్గవ అంతస్తులో విద్యుత్ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మామిళ్ళపల్లి నాగేంద్రమ్మ నివాసం ఉంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆమె అపార్ట్మెంట్ వెలుపలికి వచ్చి కిందికి తొంగి చూసిన సమయంలో కళ్ళు తిరిగి నాలుగు అంతస్తుల పై నుండి కిందపడి మృతి చెందినట్లు చెప్పుకుంటు న్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్బీకే లో 'ఈ - పంట సోషల్ ఆడిట్'

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఈ -పంటలో నమోదు అయిన రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా పంటల బీమా ప్రీమియం చెల్లించి, రైతులకు వ్యవసాయ రంగంపై భరోసా కల్పిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం షేక్ అన్నారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రం వద్ద ఖరీఫ్-2024 సీజన్ పంట నమోదు సాగుదారుల ముసా యిదా జాబితాలుపై సామాజిక తనిఖీ కొరకు చేపట్టిన గ్రామ సభ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలో ఈ- క్రాప్ నమోదు వివరాలతో కూడిన రైతుల జాబితాను,అందిన ఫిర్యాదులను చదివి, పంట నమోదు వివరములు సవరణకు చర్యలు తీసుకున్నట్లు ఏవో తెలిపారు. అనంతరం రైతులకు ఈ పంట నమోదు ధృవీకరణ పత్రాలను అందజేశారు.

## పలు అభివృద్ధి పనులకు ఎం.పీ.డీ.వో భూమి పూజ



**మాచవరం :మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని రేగులగడ్డ, చెన్నై పాలెం వేమవరం గ్రామాల్లో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో పి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "పల్లె పండుగ" వారోత్సవాలలో భాగంగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో పి శ్రీనివాసరావు హాజరై పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మాచవరం మండలంలో చెన్నై పాలెం కు 15 లక్షలు, రేగుల గడ్డకు 15 లక్షలు, వేమవరంకి 15 లక్షలు మంజూరైన అభివృద్ధి నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ఆయన ప్రారంభించారు. . మండలం లోని అన్ని గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని వెల్లడించారు. చేనైపాలెం మాజీ సర్పంచి బొగవరపు అంజయ్య మాట్లాడుతూ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తో ఇక గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. గ్రామాలలో సీ.సి. రోడ్లు వేయటం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్. ఎ.ఈ. నాగేశ్వరావు, ఈ.ఓ.ఆర్డి.డి.వెంగళరావు, ఏ.పి.ఓ జే.వెంకటేశ్వర్లు, యలమంద నాయక్, గోవిందు నాయక్, పచ్చల రవి, సాంబశివరావు, వలి, గోళ్ల గంగాధర్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నూజెండ్ల మండలంలో ఘనంగా పల్లె పండుగ



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని ముత్తరాజువారి పాలెం, పమిడి పాడు, కంభంపాడు, తెల్లబాడు, ఉప్పలపాడులో ఎంపీడీవో ఉమాదేవి ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు జడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య, ఎంపీపీ మేడం జయరామిరెడ్డి శంకుస్థాపన చేసినారు. ఈ నేపథ్యంలో జడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామపంచాయతీలలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఆంజనేయరాజు, పంచాయతీరాజ్ ఏఈ అల్లా బక్షు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామ సర్పంచులు, వార్డ్ నెంబర్లు, స్థానిక నాయకులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట పట్టణంలోని అన్ఎస్ఎ ంఎస్ గార్డెన్స్‌లో 19వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ రజాక్ కుమార్తె వివాహ రిసెప్షన్‌కు విచ్చేసి నూతన వధూవరు లను ఆశీర్వదించిన చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు పటాన్ సమద్ ఖాన్, పట్టణ వైసిపీ మాజీ అద్యక్షులు ఏవియం సుభాని పలువురు పార్టీ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏవియం సుభాని కుమారుని వలిమా వేడుకలు జరుగుతుండగా ఆ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు ఆషిక్- ఉజ్మా లను ఆశీర్వదించిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి వాసు, ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన కావటి మనోహర్ నాయుడు. నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న గుంటూరు నగర మేయర్ మరియు వైఎస్ఆర్ చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జి కావటి శివ నాగ మనోహర్ నాయుడు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చేతుల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం : సుబ్బరామయ్య



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** సంపూర్ణ ఆరోగ్యం కోసం చేతులను శుభ్రంగా కడుకోవాలని స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య అన్నారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ములకలూరు పువ్వాడ గ్రామ సచివాలయ పరిధిలోగల పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ పాఠశాలలోనే ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, విద్యార్థులందరి చేత చేతులను సబ్బుతో కడిగించి చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలియజేశారు ముఖ్యమైన సమయాల్లో చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం అంటే వ్యాధులను రాకుండా నిలువరించే టికా వేసుకోవడం వంటిదని చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధులను నివారించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు కె.వి.కృష్ణారావు, ఏఎన్ఎం కుమారి, ఉపాధ్యాయులు గంగాధర్ తిలక్, శ్రీనివాస్ నాయక్, గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకత కోసమే సమాచార హక్కు చట్టం



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శాఖలలోని సమాచారం ప్రజలకు తెలియటం కోసం, ప్రభుత్వ యంత్రాంగంలలో పారదర్శకత మరియు జవాబుదారీతనం తీసుకురావటం కొరకు పౌరుల కొరకు ఈ సమాచార హక్కు చట్టం తీసుకురావటం జరిగినది అని మండల వ్యవసాయ అధికారి యస్ శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని పాకాలపాడు గ్రామం నందు "సమాచార హక్కు చట్టం-2005 పై వ్యవసాయ శాఖ సిబ్బందికి, రైతులకు అవగాహన కార్యక్రమం" ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏవో శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల శాఖలలోని సమాచారం కొరకు ఏ విధం గా దరఖాస్తు చేసుకోవాలి, ఎంత రుసుం చెల్లించాలి, ఎన్ని రోజులలో సమాచారం పొందవచ్చు వంటి వివరాలు తెలియజేశారు. అధికార యంత్రాంగం అదుపు లో ఉన్న సమాచారాన్ని పౌరులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఈ సమాచార హక్కు చట్టం రూప కల్పన చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఫణిదం, భట్లూరు, గుజ్జర్లపూడి, గండ్లూరు గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు జరిగాయి. మంగళవారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాలలో ఎంపీడీవో బి.శ్రీనివాసరెడ్డి, ఎంఎన్ఆర్ఇజిఎస్ ఏవో వెంకటనారాయణ, ఈవోపిఆర్‌డి పంచాయతీరాజ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొని భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గండ్లూరు గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి పది లక్షలు, ఫణిదం గ్రామంలో రూ.10 లక్షలతో అంతర్గత సీసీ డ్రైన్లు, భట్లూరు, గుజ్జర్లపూడి రూ. 6.5 లక్షలతో అంతర్గత మురుగు కాలువల నిర్మాణం చేయనున్నారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** నేడు చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు పత్తిపాటి శరత్ పుట్టినరోజును పురస్కరించుకొని చిలకలూరిపేట పట్టణం తూర్పు మాలపల్లి నందు ఉచిత మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించడం జరుగుతుంది. పట్టణ లోని ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

